క్లుప్తంగా

బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

కాజీపేట: బెల్ట్ షాపులు, మాదక ద్రవ్యాల విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ అన్నారు. కాజీపేట పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్న నేపథ్యంలో అక్రమంగా మద్యం అమ్మకాలు చేపట్టరాదని సూచించారు. కాగా, 12కిలోల శుద్ధి చేసిన ఎండు గంజాయితో పాటు పలు మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని నిందితులపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. పట్టణంలో మత్తు పదార్థాల విక్రయాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే 87126 59020 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారాన్ని ఇవ్వాలని ప్రజలను కోరారు.

నిద్రమత్తులో డ్రైవర్

- డివైడర్‌పైకి దూసుకెళ్లిన లారీ



హసన్‌పర్తి: సోమవారం తెల్లవారుజామున డ్రైవర్ నిద్రమత్తులోకి జారడంతో ఓ లారీ డివైడర్‌పైకి దూసుకెళ్లింది. ఈ సంఘటన హనుమకొండ – కరీంనగర్ ప్రధాన రహదారిలోని చింతగట్టు క్యాంప్ ఎస్సారెస్పీ కార్యాలయం వద్ద జరిగింది. కరీంనగర్ వైపు నుంచి హనుమకొండ వైపునకు లారీ బయల్దేరింది. అయితే, డ్రైవర్ నిద్రమత్తలోకి జారగా డివైడర్‌పైకి లారీ దూసుకెళ్లింది. డివైడర్‌లో మధ్యలో చెట్లు ఉండడంతో భారీ ప్రమాదం తప్పింది. లేకుంటే ఎస్సారెస్పీ కార్యాలయం ప్రహరీ పక్కన ఉన్న దుకాణాలు ధ్వంసం అయ్యేవని స్థానికులు తెలిపారు. ఈ సంఘటన వల్ల హనుమకొండ – కరీంనగర్ మధ్యలో కొంతసేపు ట్రాఫిక్ స్తంభించింది.

ట్రాక్టర్ బోల్తా

నడికూడ : గడ్డి తరలిస్తున్న ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడిన ఘటన మండలంలోని నర్సక్కపల్లి శివారులో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కమలాపూర్ మండలం గుండెడు నుంచి పరకాల మండలం నాగారం గ్రామానికి పశువుల మేత కోసం గడ్డిని ట్రాక్టర్ పై తరలిస్తున్నారు. ఈ క్రమంలో ట్రాక్టర్ ముందు చక్రం విరగడంతో, అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ట్రాక్టర్ పై ఉన్న నలుగురుకి గాయాలు కావడంతో స్థానికులు చికిత్స నిమిత్తం పరకాల ఆస్పత్రికి తరలించారు.


కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ నేత?

వరంగల్: వరంగల్ రాంకీలోని ఓ అధికార పార్టీకి చెందిన నేత కాంగ్రెస్ తీర్థం తీసుకుంటున్నాడనే చర్చ జోరుగా సాగుతోంది. పరకాల నియోజక వర్గం గీసుకొండ మండలంలోని ఓ గ్రామానికి చెందిన నేత కొన్నేళ్లుగా రాంకీలో నివాసం ఉంటూ వ్యాపారం, రాజకీయం జోరుగా సాగిస్తున్నారు. ఒక విషయంలో తూర్పు ప్రజాప్రతినిధికి సదరు నాయకుడికి ఒక విషయంలో పొరపొచ్చాలు వచ్చాయి. దీంతో తూర్పు ప్రజాప్రతినిధి తన పరిధిలో ఎలాంటి రాజకీయాలు చేయవద్దని హెచ్చరించినట్లు సమాచారం. దీంతో సదరు నాయకుడు పరకాల నియోజక వర్గంలో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నాడు. కాగా, ఇటీవల పరకాల కాంగ్రెస్ టికెట్ రేవూరి ప్రకాశ్ రెడ్డికి రావడంతో తన మాజీ గాడ్‌ఫాదర్ రంగంలోకి దిగి సదరు నేతను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకురావడానికి మంతనాలు జరిపినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఈ విషయం తెలుసుకున్న తూర్పు ప్రజాప్రతినిధి సదరు నాయకుడి ఇంటికి వెళ్లి గతంలో ఉన్న మనస్పర్థాలు మనసులో పెట్టుకోవద్దని, పార్టీ మారవద్దని కోరినట్లు తెలిసింది.

బాధిత కుటుంబానికి పరామర్శ

హసన్‌పర్తి: అనారోగ్య సమస్యలతో హసన్‌పర్తి మండలం అర్వపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు అంబాల శ్రీహరి మృతిచెందారు. కాగా, బాధిత కుటుంబ సభ్యులను పార్టీ నాయకులు సోమవారం పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండి రజనీకుమార్, పీఏసీఎస్ చైర్మన్ జక్కు రమేష్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు సుభాష్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మేకల భగవాన్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు లాల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కును వినియోగించుకోవాలి



శాయంపేట : అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని పరకాల రూరల్ సీఐ మల్లేష్ సూచించారు. మండలంలోని పెద్దకోడెపాకలో పోలీసులు సోమవారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సహకరించాలని కోరారు.

మోటార్లతో అడుగడుగునా నీటి చౌర్యం

- నగరపాలక ఆదాయానికి గండి
- ఇబ్బంది పడుతున్న ప్రజలు
- కాజీపేటలో ట్యాంకర్ నీరే ఆధారం

కాజీపేట: అధికారుల నిర్లక్ష్యం.. పట్టింపులేనితనం వల్ల పట్టణంలో అక్రమనీటి చౌర్యం ఎక్కువైంది. ఫలితంగా ఎగువ ప్రాంతాల ప్రజలు తాగునీటి కోసం వెంపర్లాడాల్సిన దుస్థితి నెలకొంది. నల్లాల ద్వారా కార్పొరేషన్ అధికారులు నీటి సరఫరాను ప్రారంభించడమే తడవు కొంతమంది మోటార్లతో నీటిని గుంజేస్తున్నారు. దాని ప్రభావంతో సామాన్యులు నీటి ఎద్దడికి ఎదుర్కొంటున్నా పట్టించుకునే వారులేకుండా పోయారనే విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

తాగునీటి కోసం తండ్లాట

నీటి అక్రమ చౌర్యాన్ని అరికట్టలేని పరిస్థితుల్లో అధికార యంత్రాంగం ఉండటంతో పేద, మధ్య తరగతి ప్రజలకు ట్యాంకర్ నీరే పెద్దదిక్కుగా మారింది. కాలంతో సంబంధం లేకుండా తాగునీటి కోసం ప్రజలు తల్లాడిల్లుతున్నారు. నిత్యం 20 ట్రిప్పులకు పైగా తాగునీటి ట్యాంకర్లు పలు కాలనీలకు నీటిని సరాఫరా చేస్తున్నాయంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. పట్టణంలో 250కిపైగా అక్రమ కనెక్షన్లు ఉన్నట్లు అంచనా.

ఇంటికో మోటారు..

బహుళ అంతస్తులతో పాటు సాధారణ ఇళ్లలో కూడా ఇంటికో మోటారు ఉంది. దాంతో నీటి వినియోగం దుర్వినియోగం అవడంతోపాటు కృత్రిమ నీటికొరత ఏర్పడుతోంది. నగరపాలక సంస్థ ఆదాయానికి కూడా భారీగా గండిపడుతోంది. పట్టణంలోని ప్రతీ వీధిలో ఈ తరహా అక్రమాలు జరుగుతున్నా మున్సిపల్ అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కాజీపేట పట్టణంలోనే దాదాపు 500లకుపైగా గృహాల్లో మోటార్లు వినియోగిస్తున్నారని అధికారులు అంచనా. రాజకీయ ఒత్తిళ్ల కారణంగా తమకేమీ పట్టనట్లుగా అధికారులు దూరంగా ఉంటున్నారనేది ఏవరూ కాదనలేని సత్యం. మోటార్లతో తాగునీటిని దొంగలిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలంటూ పలుమార్లు పలువురు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని విష్ణుపురి, తిలక్‌నగర్, న్యూసోమిడి, దర్గా కాజీపేట, ఇంపీరియల్‌కాలనీ కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



నల్లాకు అక్రమంగా బిగించిన మోటార్



ట్యాంకర్ వద్ద నీరు పట్టుకుంటున్న స్థానికులు

చర్యలు తీసుకోవాలి



పట్టణంలో అడుగడుగునా ఉన్న లీకేజీలతో పాటు అక్రమ పద్ధతుల్లో మోటార్లను వాడుతున్న గృహాలను మరోమారు గుర్తించి దాడులు చేయాలి. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి. మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంతో ఎగువ ప్రాంతాలకు తాగునీరు అందక ప్రజలు తాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు.

– కాయిత రాజ్‌కుమార్ యాదవ్, సోమిడి

సర్వం త్యాగం చేసిన 'ఓంకార్'

వరంగల్ చౌరస్తా: బడుగు జీవుల పక్షాన తన జీవితాన్ని సర్వం త్యాగం చేసి తెలంగాణ అభివృద్ధికి, ప్రజల చైతన్యానికి బీజం వేసిన ఆదర్శ జీవి మద్దికాయల ఓంకార్ అని ఎంసీపీఐ (యూ) హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసారెడ్డి తెలిపారు. ఆయన ఆశయ సాధనలో భాగంగా మతోన్మాద బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను తుద ముట్టించాలని పిలుపునిచ్చారు. వరంగల్ అండర్ బ్రిడ్జి వద్ద ఉన్న ఓంకార్ భవన్‌లో ఓంకార్ 15వ వర్ధంతి సభ సోమవారం జరిగింది. అనంతరం మనువాదం – రాజ్యాంగం – ఎన్నికల్లో మన కర్తవ్యం అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఎన్‌రెడ్డి హంసారెడ్డి మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల ముసుగులో అవినీతి, అక్రమాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం పాల్పడుతోందని అన్నారు. ఎంసీపీఐ (యూ) ఆధ్వర్యంలో బరిలో నిలిచిన ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఓంకార్ సోదరి మొగిలి నిర్మల, నాయకులు నీల రవీందర్, గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి, కిషన్, రమేష్ పాల్గొన్నారు.



ఓంకార్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

అధికారంలోకి రాగానే పథకాల అమలు



నయీంనగర్: కాంగ్రెస్‌లో చేరుతున్న ముస్లింలు

నయీంనగర్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సంక్షేమ పథకాల అమలు చేయనున్నట్లు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. అమలుకు నోచుకోని హామీలతో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందని అన్నారు. హనుమకొండ పోచమ్మకుంట ఫైన్ ఫంక్షన్ హాల్లో 6వ డివిజన్ చెందిన ఎండీ.ఆజాం ఆధ్వర్యంలో పలువురు ముస్లిం, మైనారిటీలు నాయిని సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో సోమవారం చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వరంగల్ వెస్ట్ ఏఐసీసీ ఇన్‌చార్జ్ సంజయ్ జాగిర్దార్, 5వ డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, బొమ్మతి విక్రమ్, శివాజీ, డాక్టర్ రామకృష్ణ, మీర్జా అజీజుల్లా, బాబా భాయ్, నసీం, రహీమున్నీసా బేగం, గుంటి స్వప్న, లక్ష్మణ్, జమీర్, వసీం తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను నమ్ముతున్న ప్రజలు

కాజీపేట: రాష్ట్రంలో అధికారంలోకి వస్తే అమలు చేయనున్న ఆరు గ్యారంటీలపై నమ్మకంతోనే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మద్దతు ప్రకటిస్తున్నారని డీసీసీ అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కాజీపేట పట్టణంలోని సోమిడి రోడ్డులోని పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, మాజీ కార్పొరేటర్ గుంటి కుమారస్వామి సోమవారం బీజేపీకి రాజీనామా చేసి తన అనుచరులతో కలిసి నాయిని సమక్షంలో కాంగ్రెస్ చేరారు. ఈ కార్యక్రమంలో ఎండీ.అంకూస్, అరూరి సాంబయ్య, ఆంజనేయులు, ఇప్ప శ్రీకాంత్, కొండా శివ, బుర్ర బాబురావు, లలిత తదితరులు పాల్గొన్నారు.

ఓటరు చైతన్యంపై అవగాహన

వరంగల్ అర్బన్: వరంగల్ (తూర్పు) 106 – నియోజకవర్గ పరిధిలోని టీఎల్ఎఫ్‌లకు మెప్మా ఆధ్వర్యంలో జీడబ్ల్యూఎంసీ మెప్మా కార్యాలయంలో రిసోర్స్ పర్సన్స్ (ఆర్పీలు), ఓటీలకు ఎస్వీఈఈపీ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) – 2023పై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మెప్మా టౌన్ ఐకేపీ ఇన్‌చార్జ్, నోడల్ అధికారి కోలా రాజేష్‌కుమార్ గౌడ్ అవగాహన కలిగిస్తూ, ఎన్నికల నియమావళి, ప్రక్రియపై కనీస అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. క్షేత్రస్థాయిలో స్వయం సహాయక బృందాలకు ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించాలన్నారు. ప్రజల్లో ముఖ్యంగా యువతలో చైతన్యం కలిగించి ఎన్నికల ప్రక్రియలో ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రోత్సహించాలని ఆయన సూచించారు. అనంతరం వారితో ఎన్నికల ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీఓ నాగరాజు, టీఎల్ఎఫ్‌లు తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న మెప్మా అధికారులు, సిబ్బంది

దాస్యం వినయ్‌భాస్కర్‌కు మాదిగల మద్దతు



కాజీపేటలో మాట్లాడుతున్న సారంగపాణి

కాజీపేట: నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నవతరం అభివృద్ధికి బాటలు వేస్తున్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్‌కు మద్దతునిస్తున్నట్లు జాతీయ మాదిగ రాజకీయ పోరాట సమితి ఇన్‌చార్జ్ రామంచ సారంగపాణి తెలిపారు. కాజీపేట మీడియా పాయింట్ ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు దక్కేలా దాస్యం చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. సమావేశంలో బొక్కల వెంకటస్వామి, చిరంజీవి, గద్దెల కుమార్, జేరిపోతుల విల్సన్ పాల్గొన్నారు.

అపార్ట్‌మెంట్లల్లో ప్రచారం

నయీంనగర్: బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని హనుమకొండ నయీంనగర్ ప్రాంతంలోని అపార్ట్‌మెంట్లల్లో జిల్లా అపార్ట్‌మెంట్స్ అధ్యక్షుడు రెంటాల కేశవరెడ్డి సోమవారం ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకే ఓటు వేసి దాస్యం వినయ్‌భాస్కర్‌ను గెలిపించాలని ప్రతి అపార్ట్‌మెంట్‌కి వెళ్లి కోరారు. ప్రధాన కార్యదర్శి నడుముల విజయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు కృపాకర్, గౌరవ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, ఫైనాన్స్ సెక్రటరీ స్వరూప, జిల్లా కమిటీ మెంబర్ శ్రీలత పాల్గొన్నారు.

53వ డివిజన్‌లో..

నయీంనగర్: బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకే ఓటు వేసి దాస్యం వినయ్‌భాస్కర్‌ను గెలిపించాలని కోరుతూ 53వ డివిజన్ అధ్యక్షుడు ముర్తుజా, ఇన్‌చార్జ్ గంట సత్యనారాయణ రెడ్డి కోరారు. ఈమేరకు ఇంటింటికి తిరిగి డివిజన్‌లో ప్రచారం చేశారు. రవీందర్‌రావు, ఎల్లేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపు ఖాయం

వరంగల్ చౌరస్తా: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి కొండా సురేఖను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలోని 26వ డివిజన్ పరిధిలో కాంగ్రెస్ నాయకుడు మడిపెల్లి కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కొండా సురేఖ ఆరోగ్య పరిస్థితి బాగాలేనందున, తన భార్య గెలుపు కోసం మొదటిసారి ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నట్లు మురళి పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీ పథకాలు అమలవుతాయని చెప్పారు. దాంతో మహిళలు, రైతులు, విద్యార్థులు, యువత, వృద్ధులు, అన్ని వర్గాల వారికి ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. నాయకులు, యువకులు, మహిళలు పాల్గొని ప్రచారం నిర్వహించారు.



ప్రచారం చేస్తున్న మురళీధర్ రావు

వైఖరి ప్రకటించకుండా విమర్శలేలా?



సమావేశంలో మాట్లాడుతున్న శేషు

హన్మకొండ: బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించిన బీజేపీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ విమర్శలు చేయడం సమంజసం కాదని బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు అన్నారు. హనుమకొండ సుబేదారిలో బీసీ నాయకుడు దారబోయిన సతీష్ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన ముఖ్యనాయకుల సమావేశంలో శేషు మాట్లాడారు. బీసీ ముఖ్యమంత్రి పదవితో మారేదేమీ లేదని మంత్రి కేటీఆర్ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. పదవితో మారేదేమీ లేకపోతే కేసీఆర్ హామీ మేరకు దళితుడిని ముఖ్యమంత్రి చేయాలని డిమాండ్ చేశారు. బీసీల అంతిమ లక్ష్యమైన రాజ్యాధికారంపై విమర్శలు చేయడం కేటీఆర్ అగ్రకుల, ఆధిపత్య భావజాలానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. బీసీల అభివృద్ధి, సంక్షేమం, రాజ్యాధికారం, అధికారంలో వాటాపై బీఆర్ఎస్ వైఖరి స్పష్టం చేయకుండా బీజేపీపై విమర్శలు చేయటం సరికాదని సూచించారు. శాసనసభ ఎన్నికల్లో బీసీలకు కేవలం 22 టికెట్లు కేటాయించిన బీఆర్ఎస్‌కు బీసీల గురించి మాట్లాడే అర్హత లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ జేఏసీ నాయకులు చిన్నాల యశ్వంత్ యాదవ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీసీని ముఖ్యమంత్రిగా ప్రకటించాలి

నయీంనగర్: బీసీని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముఖ్యమంత్రిగా ప్రకటించడం హర్షణీయమని, బీసీలపై చిత్తశుద్ధి ఉంటే ఇతర పార్టీలు కూడా బీసీని ముఖ్యమంత్రిగా ప్రకటించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ విభాగం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మేడిపల్లి ప్రశాంత్ డిమాండ్ చేశారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీల ఐక్యవేదిక ఏర్పాటు కోసం నవంబర్ 4న ఉమ్మడి వరంగల్ జిల్లా రాష్ట్రస్థాయి నాయకుల సమావేశం జరుగుతుందని చెప్పారు. ఆ సమావేశంలో ప్రధాన పార్టీలు బీసీలకు చేస్తున్న అన్యాయాన్ని నిలదీసేలా చర్చ జరుగుతుందని తెలిపారు. ఈక్రమంలో బీసీ కులస్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో శ్రీకాంత్, శివ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రశాంత్

అధికారం లేకున్నా ప్రజల మధ్య ఉన్నా



కొత్తవాడలో ప్రచారం చేస్తున్న ప్రదీప్‌రావు

వరంగల్: 15 ఏళ్లుగా అధికారం లేకపోయినా నియోజకవర్గ ప్రజలతో కలిసి ఉంటూ వారి సమస్యలు తెలుసుకుంటూ, కష్టాల్లో అండగా నిలబడ్డానని వరంగల్ తూర్పు బీజేపీ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అన్నారు. నాయకులతో కలిసి 23వ డివిజన్‌లో సోమవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ గడపకు వెళ్లినా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోందని చెప్పారు. ఇప్పుడున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు నియోజకవర్గానికి చేసిందేమీ లేదని ఆరోపించారు. మళ్లీ ప్రజలను మోసం చేయడానికి వస్తున్న వారి మాయమాటలు నమ్మొద్దని, కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

హడావుడి తప్ప చేసిందేమీ లేదు

కాశిబుగ్గ: వరంగల్ తూర్పులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హంగూ ఆర్భాటం, హడావుడి తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని బీజేపీ తూర్పు అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్‌రావు ఆరోపించారు. 18వ డివిజన్ లేబర్‌కాలనీలో సోమవారం సాయంత్రం ఇంటింటా ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదీప్‌రావు మాట్లాడుతూ తనను ఎన్నికల్లో గెలిపిస్తే లేబర్‌కాలనీని అభివృద్ధి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు మార్టిన్ లూథర్, బొడ్డు రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

పరకాల : ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోలీసులు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించడంతో పాటు సామాజిక సేవలో భాగస్వాములు కావడంతోనే యువతకు స్ఫూర్తినిచ్చినట్లు అవుతుందని వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ పుల్లా రవీందర్ అన్నారు. పోలీసు అమర వీరుల వారోత్సవాలను పురస్కరించుకొని పరకాల పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం ఓ గార్డెన్‌లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీసీపీ రవీందర్ హాజరై స్వచ్ఛందంగా రక్తదానంలో పాల్గొన్న యువకులను, స్వచ్ఛంద సేవ సంస్థల నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘీక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు శాంతిభద్రతల కోసం పోలీసులు చేపట్టే కార్యక్రమాలకు ప్రజలు సహకారంగా నిలవాలని కోరారు.కార్యక్రమంలో పరకాల ఏసీపీ కిశోర్‌కుమార్, పరకాల, ఆత్మకూరు, శాయంపేట సీఐలు వెంకటరత్నం, రవిరాజ్, మల్లేశ్‌తో పాటు ఎస్సైలు, ఏఎస్సైలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

రక్తదానం చేయడం అభినందనీయం

శాయంపేట : 36 సార్లు రక్తదానం చేసిన అమ్మ అశోక్‌ను ఏసీపీ కిశోర్‌కుమార్ అభినందించారు. పరకాలలోని ఓ గార్డెన్స్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో పెద్దకోడెపాకకు చెందిన తెలంగాణ జాగృతి యువత రాష్ట్ర నాయకుడు అశోక్ 36వ సారి రక్తదానం చేశారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

హసన్‌పర్తి: ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని వర్ధన్నపేట బీఆర్ఎస్ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే అరూరి రమేష్ పిలుపునిచ్చారు. నగరంలోని రెండవ డివిజన్ గుండ్లసింగారానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రమేష్

జాతీయ స్థాయి క్రీడాకారులకు సన్మానం



క్రీడాకారులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రమేష్

హసన్‌పర్తి: జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను హనుమకొండ ప్రశాంత్‌నగర్‌లోని తన స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అరూరి రమేష్ సోమవారం సన్మానించారు. ఇటీవల బెంగుళూర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో భీమారంలోని కమల్ నేషనల్ జిమ్‌కు చెందిన మౌటం త్రిస్ (బంగారు పతకం), బోడ విశాల్ (కాంస్య పతకం) సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కోచ్ సంగాల కమల్ వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ మాట్లాడుతూ జాతీయస్థాయి పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్, నరెడ్ల శ్రీధర్, నాయకుడు యుగంధర్ పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

దామెర : అసెంబ్లీ ఎన్నికల విధులు నిర్వహించనున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని ట్రెయినీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా సూచించారు. మండలంలోని ఒగ్లాపూర్ సమీపంలోని డిస్నీల్యాండ్ పాఠశాలలో ఉపాధ్యాయులకు మొదటివిడత రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రద్ధాశుక్లా మాట్లాడారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్లు జగన్‌మోహన్ రెడ్డి, జ్యోతివరలక్ష్మీదేవి, ఆర్ఐ భాస్కర్‌రెడ్డి, ఎంఈఓ రమాదేవి, పాఠశాల కరస్పాండెంట్ శోభారాణి, డైరెక్టర్లు డి.రాకేశ్‌భాను, దినేష్ చందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ధర్మసాగర్ : మండలంలోని ధర్మసాగర్, సాయిపేట, సోమదేవరపల్లి, ముప్పారం, క్యాతంపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యంను ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. 'ఏ' గ్రేడ్ వరిధాన్యం క్వింటాకు రూ.2,203, కామన్ గ్రేడ్‌కు రూ.2,183 ధర నిర్ణయించామని తెలిపారు. అడిషనల్ డీఆర్‌డీఓ శ్రీనివాస్, ఐబీ డీపీఎం అనిల్ కుమార్, ఎంపీడీఓ జవహర్‌రెడ్డి, ఏఓ పద్మ, ఏపీఎం అనిత, ఏఈఓ రజని, సీసీలు కుడికాల రమ, కవిత, సంపతయ్య, వీఓలు, వీఓఏలు పాల్గొన్నారు.

కమలాపూర్‌లో..

కమలాపూర్ : మండలంలోని గూడూరు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి జాలి లక్ష్మారెడ్డి సోమవారం ప్రారంభించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని నాణ్యమైన ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. ప్రభుత్వం 'ఏ' గ్రేడ్ ధాన్యానికి రూ.2,203, కామన్ వరి ధాన్యానికి రూ.2,183 మద్దతు ధర చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈఓ ఎండీ.చోటేమియా, సంఘ సిబ్బంది సురేష్, సంజీవ్ పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఓ లక్ష్మారెడ్డి

పోలింగ్ బూత్ పరిశీలన

ఖిలా వరంగల్: ఎన్నికల నేపథ్యంలో ఏసీపీ బోనాల కిషన్ ఆదేశాలు ఇన్‌స్పెక్టర్ సురేష్‌గౌడ్ సూచనల మేరకు వరంగల్ కరీమాబాద్‌లోని సెయింట్ థెరిస్సా హైస్కూల్‌ను మిల్స్‌కాలనీ పోలీసులు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్కూల్ పరిసరాలు, పోలింగ్ బూత్‌కు వెళ్లే దారులను పరిశీలించారు. భద్రతాపరమైన అంశాలను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ ఆకుల కుమారస్వామి, కానిస్టేబుళ్లు చిరంజీవి, రమేష్, స్కూల్ టీచర్ శారద పాల్గొన్నారు.



పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న ఎస్సై